# రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు

## (ఆర్.డి.టి.)

## లైంగిక వేదింపులకు వ్యతిరేకంగా విధానము

## 2019

## I.ఉపోద్ఘాతం:

తన ఉద్యోగులందరికీ, ప్రత్యేకించి మహిళలకు లైంగిక వేదింపులకు మరియు వివక్షతకు తావు లేని సురక్షిత పని వాతావరణాన్ని కల్పించే న్యాయ పరమైన బాధ్యతను రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్.డి.టి.) కలిగి ఉన్నది.

లైంగిక వేదింపు, దానిచే బాధితులైనవారి ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం, ధైర్యం మరియు పనితనముపై విచ్ఛిన్నకర ప్రభావాన్ని చూపిస్తుందని ఆర్.డి.టి. అవగాహన చేసుకుంది. అందుచేత అన్ని రకాల లింగ వివక్ష, భయపూరిత వాతావరణం మరియు లైంగిక వేదింపులకు తావు లేని జెండర్ జాగృత సంస్థాగత స్థలమును కల్పించటానికి సంస్థ అంకితమై ఉన్నది.

ముందస్తు ఉహాజనిత భావాల, జెండర్ పక్షపాత, లైంగిక వేదింపుల భయం లేకుండా ఉద్యోగులు పని చేయగలిగే సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని కలిగించటానికి సంస్థ కట్టుబడి ఉన్నది. తన ఉద్యోగులందరూ గౌరవ మర్యాదలతో చూడబడాలని సంస్థ బలంగా విశ్వసిస్తున్నది.

ఏ మహిళా ఉద్యోగి పట్ల అయినా గాని జరిగే లైంగిక వేదింపుల విషయంలో ఆర్.డి.టి. ఈ విధానాన్ని అన్వయిస్తుంది. భారత రాజ్యంగంలోని 14,15,21 అధికరణాలచే నిర్దేశించబడిన మహిళ యొక్క ప్రాథమిక హక్కు అయిన సమానత్వ ఉల్లంఘనగా పరిణమించే లైంగిక వేదింపులను ఈ విధానం గుర్తిస్తుంది. మన రాజ్యాంగం, చట్టం దృష్టిలో సమానత్వాన్ని, మతం, జాతి, కులం, లింగం, జన్మస్థలం అయిన వీటన్నిటి ప్రాతిపదికపై జరిగే వివక్షపై నిషేధాన్ని, ప్రాణ సంరక్షణను మరియు వ్యక్తిగత సేచ్ఛను కల్పిస్తుంది.

లైంగిక వేదింపులకు తావు లేని పని స్థలాన్ని పెంపొందించే లక్ష్యాన్ని ఈ విధానం నిర్దేశిస్తుంది. 2013 మహిళలపై పని చేసే చోట లైంగిక వేదింపుల నివారణ, నిషేధం మరియు సత్వర చర్యల చట్టం ప్రకారం, 2013 మహిళలపై పని చేసే చోట లైంగిక వేదింపుల నివారణ, నిషేధం మరియు సత్వర చర్యల చట్ట నిబంధనల ప్రకారం మరియు ఆర్.డి.టి. యొక్క ప్రవర్తనా నియమావళి ప్రకారం ఈ విధానం అనుసంధానమై ఉంటుంది.

ఈ విధానంలో దేనినీ కూడా, ఆ కాలంలో ఉన్న చట్టాలను ప్రభావితం చేయడంగా కాని, వాటిని ఎద్దేవా చేయడంగా కాని, వాటిలో జోక్యం చేసుకోవడంగా కాని అర్థం చేసుకోరాదు.

## II. విధాన అమలు:

మహిళలందరు వారి తరగతి (వర్గం), కులంతో, మతంతో, విశ్వాసంతో, వయసుతో, రంగుతో, పని స్వభావంతో, నివాస స్థలంతో నిమిత్తం లేకుండా అన్ని వేళలా లైంగిక వేదింపుల ముప్పును ఎదుర్కొంటూ ఉంటారన్న వాస్తవాన్ని ఆర్.డి.టి. గుర్తిస్తున్నది. ఆర్.డి.టి. మహిళా ఉద్యోగులకు వ్యతిరేకంగా, లేదా వారిచే చేయబడే, లైంగిక వేదింపుల ఫిర్యాదులన్నిటినీ ఆర్.డి.టి. తీవ్రంగా పరిగణించి వాటి పట్ల సత్వరం స్పందిస్తుంది.

అన్ని విచారణలు సవిస్తరంగా మరియు వృత్తిగతంగా నిర్వహించబడతాయి. విచారణల మరియు అవి కనుగొన్న వాస్తవాల నివేదికలు, దస్త్రాలు ఖచ్చితంగా ఉంటాయి. ఫిర్యాదు చేసే ఉద్యోగులపై ప్రతీకారం తీర్చుకోబడదు.

ఈ విధానాన్ని ఉల్లంఘించే వారిపై ఉద్యోగ రద్దుతో సహా, సలక్షణమైన అనగా సత్వరమైన, సముచితమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయి.

ఫిర్యాదు చేసే వ్యక్తుల, దానికి జవాబు ఈయవలసిన వ్యక్తుల మరియు వారి సాక్షుల రహస్యత్వాన్ని మరియు ఏకాంతత్వాన్ని సంస్థ గుర్తించి గౌరవిస్తుంది.

## III. విధానము యొక్క పరిధి:

'లైంగిక వేదింపు'గా ఈ విధానంచే వర్ణించబడే ప్రవర్తన సహించబడదు. అట్టి అసముచిత ప్రవర్తనపై సత్వర చర్య ఉంటుంది. అదే విధంగా, లైంగిక వేదింపుల ఫిర్యాదు చేసిన వ్యక్తిపై ప్రతీకారం గాని, అట్టి లైంగిక వేదింపుల ఫిర్యాదుపై జరిగే విచారణకు సహకరించే వ్యక్తులపై ప్రతీకారం గాని, అమోదయోగ్యం కాదు మరియు సహించబడదు.

**ఈ క్రింది వాటికి ఈ విధానము యొక్క నిబంధనలు వర్తిస్తాయి.**

- సంస్థలోని ఉద్యోగులందరికీ సంస్థ యొక్క ఉద్యోగులు, (contract) ఒప్పందము యొక్క స్వభావము ఉద్యోగ వ్యవధి, పదవితో (స్థాయి) నిమిత్తం లేకుండా.
- నిండు కాలం అయినా, పాక్షిక కాలం అయినా, తాత్కాలికం అయినా, స్వచ్ఛందం అయినా, ఒప్పందాన్ని బట్టి అయినా, తాత్కాలికులు అయినా, వారు పరిశోధకులు అయినా, శిక్షణలో ఉన్నవారు అయినా, సలహాదారులు అయినా, ఇట్టి సంస్థ సహకారులందరూ.
- సంస్థతో సహకార పనిలో ఉన్న స్వచ్ఛంద కార్యకర్తలు మరియు అనుభవ శిక్షణ సేవలో (ఇంటర్న్) ఉన్నవారు.
- భాగస్వాములు, సేవలందించేవారు మరియు సంస్థ సేవలను వినియోగించేవారు.

పై జాబితాలోని ఎవరైనా సంస్థ ఉద్యోగిని లైంగికంగా వేదించినా, లేక పై జాబితాలోని వారెవరైనా సంస్థ ఉద్యోగి చేత లైంగిక వేదింపులకు గురి అయినా, అది కార్యాలయ ఆవరణ లోపల జరిగినా లేక బయట జరిగినా ఈ విధానం క్రింద కఠిన చర్య తీసుకోబడుతుంది. బాధింపబడిన వ్యక్తికి రక్షణ కల్పించి, సంస్థ లోపలి సత్వర చర్య యంత్రాంగం ద్వారా కాని, పౌర న్యాయ వ్యవస్థ ద్వారా కాని సత్వర చర్యను తీసుకోవాలని ఈ విధానం నిర్దేశిస్తుంది.

## IV. నిర్వచనాలు:

'బాధిత' అనగా ఒక మహిళా ఉద్యోగి వయసుతో, తన ఉద్యోగ అంతస్తుతో నిమిత్తం లేకుండా పని చేసే చోట ఎట్టి విధమైన లైంగిక వేదింపులకు గురి చేయబడిన.

'ఉద్యోగి' అనగా ఏ పని కోసం అయినా, ఒక పని చేసే చోట ఈ క్రింద పేర్కొనబడిన విధాలుగా నియమించబడిన వ్యక్తి.

- ప్రధాన యాజమాన్య వ్యక్తికి తెలిసి లేదా తెలియకుండా, దీర్ఘకాలికంగా కాని, తాత్కాలికంగా కాని, అప్పటికప్పుడు కాని, దినసరి వేతనంతో కాని, ఒక మధ్యవర్తి ద్వారా కాని, కాంట్రాక్టరు (గుత్తేదారు) ద్వారా కాని నియమించబడి.
- జీతం కోసం పని చేసినా, లేదా స్వచ్ఛందంగా పని చేసినా.
- నియామక షరతులు బహిర్గతం చేయబడినా, చేయబడకపోయినా.

'లైంగిక వేదింపు' అనేక రకాల చర్యల మరియు ప్రవర్తనలలో విస్తరించి ఉంటుంది. ఏదైనా ఒక చర్య లేదా ప్రవర్తన లైంగిక వేదింపు అవుతుందా కాదా అనేది ఆ చర్యల, ప్రవర్తనల గ్రహీతపై అది ఎటువంటి ప్రభావం చూపింది అనే దానిని బట్టి నిర్ధారణ అవుతుంది. ఈ చర్యలను, ప్రవర్తనలను చేసిన వ్యక్తి ఉద్దేశాలకు ఇది అతీతమైనది. లైంగిక వేదింపు, దృశ్య, మాటల, మాటలు లేకుండా లేదా భౌతిక రూపాలలో ఉండే, లేదా ఒక వ్యక్తి యొక్క లింగాన్ని బట్టి జరిగే అవాంఛిత లైంగిక కదలికలలో ఉంటుంది; కాని వీటికే పరిమితం కాదు. స్వాగతించబడని లైంగిక వాంఛలతో కూడిన ప్రవర్తన అయి ఉండి, ఒక వ్యక్తి యొక్క పని తీరులో గణనీయంగా జోక్యం చేసుకునే లక్ష్యం గాని, ప్రభావం గాని కలిగి ఉండటమే కాక, భయాందోళనలు కలిగించే, దౌర్జన్యకరమైన లేదా దాడి స్వభావం గల పని వాతావరణాన్ని ఇది సృష్టిస్తుంది.
ఈ క్రింది వాటిలో దేనిలోనైనా గాని, అన్నిటిలోనైనా గాని ఇది ఉండవచ్చును:

- ఒక వ్యక్తికి ఉద్యోగమిచ్చే విషయంలో బహిర్గతంగా కాని. అంతర్గతంగా కాని, లైంగిక వాంఛలు తీర్చడమనేది ఒక షరతుగా విధించడం వంటి లైంగిక అనుకూలతలను కోరడం లేదా ఆదేశించడం;
- అవాంఛిత లైంగిక కదలికలకు లొంగిపోవడం లేదా తిరస్కరించడాన్ని బట్టి, ఉద్యోగ నియామక నిర్ణయం ఆధారపడి ఉండటం.
- లైంగిక కదలికలను తిరస్కరిస్తే, దానిని బట్టి పనిలోను, ఉద్యోగంలోను వృద్ధి ఉండదనే బెదిరింపులు.
- లైంగిక స్వభావంగల భౌతిక సంపర్కం అంటే, లైంగిక కదలికలు చేసే ఉద్దేశంతో ఒకరి త్రోవను అడ్డగించడం లేదా అడ్డు పడటం; కోరకుండానే కౌగలించుకోవడం, లైంగికంగా తాకటం లేదా ముద్దు పెట్టుకోవడం; బలవంతపు భౌతిక స్పర్శ లేదా బలాత్కారం; ఒక వ్యక్తికి మరీ దగ్గరగా నిలబడటం లేదా తగులుకునిపోవడం, మీదికి వంగడం, ఒక వ్యక్తి స్థలాన్ని ఆక్రమించడం; తట్టడం, కొట్టడం, లాక్కోవడం లేదా గిచ్చడం.
- లైంగిక స్వభావంగల దృశ్య సంపర్కం అంటే, లైంగిక స్వభావంగల పోస్టర్లు, కార్టూన్లు, పిన్ అప్‌లు, పటాలు / చిత్రాలు, కంప్యూటర్ కార్యక్రమాలు; లైంగిక స్వభావంగల రాతలు అనగా, లైంగిక వ్యాఖ్యలు కల నోట్స్, ఎస్ఎంఎస్‌లు, ఈమెయిల్‌లు; లైంగిక స్వభావం గల వస్తువులు.

- లైంగిక స్వభావంగల మాటల ప్రవర్తన అంటే, లైంగికంగా అనిపించే వ్యాఖ్యలు, అవమానకర లైంగిక వ్యాఖ్యలు, పరిహాసం (ఎగతాళి), జోకులు (హాస్యం) మరియు ఈలలు.
- లైంగిక స్వభావంగల మాటలు లేని ప్రవర్తన అంటే, తేరిపార చూడటం, ఒక వ్యక్తి శరీరాన్ని పైనుంచి క్రిందికి తడిమినట్లుగా చూడటం, లైంగిక స్వభావంగల అవమానకర భంగిమలు / చేష్టలు, లైంగికంగా అనిపించే చూపులు, లైంగిక స్వభావంగల ముఖ కవళికలు; కన్ను కొట్టడం మరియు పెదవులను నాకడం.

**గమనిక:** పైన చెప్పిన లైంగిక వేదింపుల విషయాలపై ఫిర్యాదు చేసిన వ్యక్తిపై ప్రతీకారం తీర్చుకున్నా, అట్టి లైంగిక వేదింపుల ఫిర్యాదులపై జరిగే విచారణకు సహకరించే వ్యక్తులపై ప్రతీకారం తీర్చుకున్నా, అట్టి ప్రవర్తన అంగీకరించబడదు, మరియు వాటిపై చర్య తీసుకోబడుతుంది.

## V. ఫిర్యాదులు చేయు పద్ధతి:

లైంగిక వేదింపులకు తాను గురి అయినానని విశ్వసించే సంస్థ మహిళా ఉద్యోగి ఎవరైనా, అంతర్గత కమిటీని సంప్రదించడం ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చును:

- సంఘటన జరిగిన 3 నుండి 6 నెలల లోపల రాత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి.
- బాధిత వ్యక్తి తాను ఫిర్యాదు చేయలేకపోతే, అంతర్గత కమిటీ ఆమెకు మద్దతునిస్తుంది.
- Internalcc@rdt.co.in అనే చిరునామాకు అంతర్గత కమిటీకి ఫిర్యాదులను సంబోధించాలి.
- ఈ క్రింది విషయాలను చర్చించటానికి కూడా అంతర్గత కమిటీ అందుబాటులో ఉంటుంది:
    - ఉద్యోగులకు ఆందోళనలు ఏవైనా ఉంటే.
    - అంతర్గత కమిటీని గురించిన సమాచారాన్ని మరియు ఫిర్యాదు చేసే పద్ధతి సమాచారాన్ని అందించటానికి.

ఉద్యోగి చేసే లైంగిక వేదింపుల ఫిర్యాదు ఏదైనా, చట్టం యొక్క నిర్దేశాలకు అనుగుణంగా వ్యవహరించబడుతుంది. 90 రోజుల కాలపరిమితి లోపల ఒక్కొక్క ఫిర్యాదుపై విచారణ జరపబడి, విచారణ ఫలితాలపై సముచిత చర్య 60 రోజుల లోపల తీసుకోబడుతుంది. అన్ని విచారణలు, సంబంధిత వ్యక్తులందరి ఏకాంతత్వాన్ని కాపాడే విధంగా రూపొందించబడి, పరిస్థితులను బట్టి సాధ్యమైనంత ఎక్కువ స్థాయిలో రహస్యత్వంతో వ్యవహరించబడతాయి.

లైంగిక వేదింపుల ఫిర్యాదుపై జరిగే విచారణలో, అంతర్గత కమిటీ సహజ న్యాయ సూత్రాలను తప్పక అనుసరిస్తుంది. ఆ సూత్రాలు ఏవనగా:

- అంతర్గత కమిటీ ఎదుట ఇరుపక్షాలు తమ సాక్షులతో తమ వాదనలు వినిపించే మరియు తగిన దస్త్రాలను లేదా పత్రాలను సమర్పించే హేతుబద్ధమైన అవకాశాలను పొందుతాయి.
- విచారణ ముగిసిన పిదప విచారణ ఫలితాలు ఇరుపక్షాలకు తెలియజేయబడతాయి.

బాధితులు కాని, ముద్దాయి కాని, సాక్షులు కాని, వివక్షకు కాని, వేదింపులకు కాని గురి కాకుండా, లైంగిక వేదింపుల ఫిర్యాదు వ్యవహారం జరుగుతున్న సమయంలో అందరికీ సమంగా తమ వాదనలు వినిపించేందుకు వీలుగా, అవసరమైన అన్ని చర్యలను తీసుకునే అధికారాన్ని అంతర్గత కమిటీ కలిగి ఉంటుంది. ఈ విషయంలో, సముచితమైన మధ్యంతర సిఫారసులను చేసే విచక్షణాధికారాన్ని అంతర్గత కమిటీ కలిగి ఉంటుంది. అనగా ఫిర్యాదు ఫలితాలు రాకముందు, నిందితుడైన వ్యక్తిపై సస్పెన్షన్, బదిలీ, సెలవు, పని చేసే కార్యాలయపు మార్పు మొదలగు చర్యలు తీసుకోవడం. అట్టి చర్యలు తీసుకొమ్మని బాధిత వ్యక్తి కోరవచ్చును.

**గమనిక:** బాధిత వ్యక్తి యొక్క సహచర ఉద్యోగులు కాని, పై అధికారులు కాని లైంగిక వేదింపులకు పాల్పడితే, ఇది మరింత తీవ్రంగా పరిగణించబడి, మరింత కఠిన శిక్షలను ఆకర్షిస్తుంది.

## VI. క్రమశిక్షణ చర్య:

ఏ కేసులోనైనా నిర్దిష్ట చర్య అనేది నిందితుడైన వ్యక్తి ప్రవర్తన యొక్క స్వభావంపై మరియు తీవ్రతపై ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో చట్టం యొక్క మార్గదర్శకత్వాన్ని అంతర్గత కమిటీ అనుసరిస్తుంది:

- ఉద్యోగం నుండి తొలగింపు.
- ప్రమోషన్‌ను, ఇంక్రిమెంట్లను నిలుపుదల చేయడం.
- కౌన్సెలింగ్ లేదా కమ్యూనిటీ సేవలు.
- తీవ్ర హెచ్చరిక లేదా రాతపూర్వకంగా క్షమాపణ కోరు పత్రము.